GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 290 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | ఆదివారం 20.04.2025 | పేజీలు : 4

## హెలిప్యాడ్ వద్ద మంటలు

### మంత్రి పొంగులేటికి తప్పిన ప్రమాదం

**టి మీడియా, ఏప్రిల్ 19,నాగర్ కర్నూలు :**



భూభారతి చట్టం అవగాహన సదస్సు కోసం నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో ల్యాండ్ అవుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెలికాప్టర్‌కు ప్రమాదం తప్పింది. హెలిప్యాడ్ సమీపంలో మంటలు చెలరేగడంతో అప్రమత్తమైన పోలీసులు మంటలను అదుపు చేశారు. శనివారం(ఏప్రిల్ 19) భూ భారతి చట్టం 2025 అవగాహన కార్యక్రమానికి నాగర్ కర్నూల్ జిల్లాకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, సంపత్ కుమార్ హెలికాప్టర్?లో వచ్చారు.

**సిగ్నల్ కోసం బుల్లెట్ ఫైర్**

హెలికాప్టర్ కలెక్టరేట్ ప్రాంగణంలో ల్యాండింగ్ చేస్తున్న క్రమంలో సిగ్నల్ కోసం బుల్లెట్ ఫైర్ చేయడంతో పక్కనే ఉన్న ఎండు గడ్డిలో నిప్పు చెలరేగింది. దీంతో 2 మీటర్ల మేర మంటలు వ్యాపించాయి. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తమై వెంటనే మంటలను అదుపు చేశారు. దీంతో ప్రమాదం తప్పింది. అధికారులు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. తర్వాత మిగిలిన కార్యక్రమాలను సజావుగా నిర్వహించారు.




# వైద్యాన్ని పరిహాసం చేసిన ప్రబుద్ధులు

- రాష్ట్ర వ్యాప్తంగా 28 హాస్పిటల్స్ మూసివేత
- ఖమ్మంలో 10 ప్రయివేటు హాస్పిటల్స్
- యాజామాన్యాలను అరెస్టు కు రంగం సిద్ధం

**టీ మీడియా ఏప్రిల్ 19, హైదరాబాద్ బ్యూరో:**

తప్పుడు మార్గంలో... వైద్యం చేయకుండా చేసినట్టుగా దొంగ బిల్లులు సృష్టించి... నాటకాలు ఆడి... ఏకంగా సీఎం రిలీఫ్ ఫండ్ కాజేయాలని చూసిన కేటుగాళ్లపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొరఢా ఝుళిపించింది. అక్రమాలకు పాల్పడిన యాజమాన్యాలకు చెందిన హాస్పిటళ్లు మూసివేస్తూ తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో... ఖమ్మం డిఎం అండ్ హెచ్ ఓ కళావతి బాయి ఈ మేరకు ఖమ్మం కు చెందిన పది హాస్పటలను సీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో అక్రమాలకు పాల్పడ్డారని అభియోగాలు ఎదుర్కొంటూ తాము పత్తి గింజలమని చెప్పుకుంటూ పబ్బం గడిపిన వారి బండారం తేటతెల్లమైంది. కెరటం న్యూస్ తాజా సమాచారం ప్రకారం ఖమ్మం జిల్లాలో పది హాస్పిటల్స్ సిఎంఆర్ ఎఫ్ నిధులు కాజేసిన హాస్పిటల్స్ యాజమాన్యాలను అరెస్టు చేసేందుకు కూడా రంగం సిద్ధమైనట్టు విశ్వసనీయ సమాచారం.

**బుక్కయిన పది హాస్పిటల్స్**

చికిత్సలు చేయించుకోకుండానే నకిలీ బిల్లులు సృష్టించి ముఖ్యమంత్రి సహాయని నిధి నుండి నిధులను కాజేసిన వ్యవహారంలో జిల్లాలోని 10 ఆసుపత్రులపై విజిలెన్స్ విభాగం మరియు వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్ర అధికారుల బృందం చేసిన తనిఖీలు ఆధారంగా హెల్త్ డైరెక్టర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి నుండి ఆ పది ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ వెంటనే రద్దుచేసి మూసివేయాలని వచ్చిన ఆదేశాల మేరకు దిగివ తెలిపిన ఆ పది ఆసుపత్రులకు 1) శ్రీ వినాయక హాస్పిటల్ 2) శ్రీ కర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ 3) సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ 4) వైష్ణవి హాస్పిటల్ 5) సుజాత హాస్పిటల్ 6) ఆరెంజ్ హాస్పిటల్ 7) న్యూ అమృత హాస్పిటల్ 8) మేఘ శ్రీ హాస్పిట్లల్ట్ 9) డాక్టర్ జే.ఆర్. ప్రసాద్ హాస్పిటల్ 10) గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లకు ఉత్తర్వులు జారీ చేసినట్టు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ఉన్నతాధికారులు శనివారం మీడియాకు తెలిపారు.

**ఐఎంఏకు తలవంపులు తెచ్చిన మాయగాళ్ళు**

తెలంగాణ రాష్ట్రంతో పాటు ఉమ్మడి ఏపీ లోనే ఖమ్మం జిల్లా ఐఎంఎ కు ఒక ప్రతిష్టాత్మమైన, నిజాయితీ కలిగిన వ్యవస్థగా మంచి పేరు ఉంది. ఆధునిక ప్రయివేటు వైద్య రంగంలో హైదరాబాద్ తరువాత ఖమ్మం పేరు ప్రముఖంగా ఉంది. ఎన్నో ఉద్యమాలకు ఎన్నో చారిత్రక పోరాటాలకు సాక్షాత్తు తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి కూడా కేంద్ర బిందువుగా ఉన్న ఖమ్మం జిల్లా కు తల వంపులు తెచ్చేలా వ్యవహరించి చెయ్యని వైద్యానికి చేసినట్టుగా ప్రభుత్వాన్ని, ప్రభుత్వ పెద్దలను మోసం చేసి అడ్డంగా దొరికిపోయిన ఖమ్మంకు చెందిన వివిధ ప్రైవేట్ ఆస్పత్రులు తమ తప్పుడు విధానాలతో మచ్చ తెచ్చారని జిల్లాలో తీవ్రమైన చర్చానియాంశంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా 28 హాస్పిటల్స్ సీజ్ చేయగా అందులో 10 ఖమ్మం నగరానికి చెందినవి ఉండటం విశేషం. ఇక్కడ కొందరు వైద్యం ముసుగులో జరుగుతున్న అక్రమ వైద్యానికి నిలువెత్తు నిదర్శనమని చర్చ జరుగుతోంది. తాజా సమాచారం మేరకు ప్రస్తుతం ఆరోపణలు ఎదుర్కొని ప్రభుత్వానికి అడ్డంగా దొరికిన మాయగాళ్ల మరో పేరుతో కొత్త ఆసుపత్రులు నిర్మించి సరికొత్తగా వ్యవస్థలు నిర్మాణం చేసే అవకాశాలను ప్రభుత్వం పసిగట్టాలని ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖులు హెచ్చరిస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి వారికి హాస్పిటల్స్ ప్రారంభించే అవకాశాలను పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలని ప్రజలు కోరుతున్నారు.




## మూసీ ప్రక్షాళనడ్డుకుంటున్నారు

### జపాన్‌లో సీఎం రేవంత్ రెడ్డి

### తెలుగు సమాఖ్య కార్యక్రమంలో ముఖ్య అతిథిగా

**టీ మీడియా,ఏప్రిల్ 19, హైదరాబాద్ బ్యూరో :**




మూసీ నది ప్రక్షాళనను కొంతమంది అడ్డుకుంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి ఆరోపించారు. దిల్లీలో కాలుష్యంతో అన్ని సంస్థలకు సెలవులు ఇస్తున్నారని, కేవలం కాలుష్యం వల్లే దేశ రాజధాని స్తంభించిపోయే పరిస్థితి ఉందని, ఆ పరిస్థితులను చూసైనా మనం గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం లేదా అని ఆయన ప్రశ్నించారు. ఆ పరిస్థితులు మనకు ఎదురుకాకుండా ఉండేందుకే మూసీ ప్రక్షాళన చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. జపాన్?లో తెలుగు సమాఖ్య నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్? రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఐటీ, ఫార్మా రంగంలో తెలంగాణ ఆశించిన దానికంటే ఎక్కువ ప్రగతి సాధించిందని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. రాష్ట్రాన్ని ప్రపంచంతో పోటీ పడేలా తీర్చిదిద్దుతున్నట్లు సీఎం స్పష్టం చేశారు. తెలంగాణలో డ్రైపోర్టు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. టోక్యోలో అభివృద్ధి చేసిన రివర్ ఫ్రంట్‌ను చూశామని నీరు మన సంస్కృతి, అభివృద్ధికి ప్రతీక అని రేవంత్ రెడ్డి అన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి అత్యంత కీలకమైన అంశాలని మరోసారి సీఎం రేవంత్? రెడ్డి స్పష్టం చేశారు.

**మీ ఆలోచనలను మాతో పంచుకోండి**

రాష్ట్రానికి పెట్టుబడి పెరిగి, అధిక సంఖ్యలో పరిశ్రమలు ఏర్పడాలని యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి జపాన్ తెలుగు సమాఖ్య సహకారం అవసరమని ఎవరికి చేతనైనంత సాయం చేయగలిగితే ప్రపంచంతో మనం పోటీ పడొచ్చని రేవంత్? రెడ్డి వివరించారు. ఆలోచనలను ప్రభుత్వంతో పంచుకోవాలని జపాన్? తెలుగు సమాఖ్య ప్రతినిధులను సీఎం రేవంత్? రెడ్డి కోరారు.ఈనెల 16న ప్రారంభమైన సీఎం రేవంత్? రెడ్డి జపాన్? కొనసాగుతూ ఉంటుంది. ఈ పర్యటన సీఎం రేవంత్? దిగ్గజ కంపెనీలైన సోనీ, టయోటా, తోషిబాల సీఈవోలతో భేటీ కానున్నారు. ఇవాళ్టికి నాలుగో పర్యటన జపాన్?లో పర్యటిస్తున్న సీఎం సుమారు రూ.40 వేల కోట్ల పెట్టుబడులపై ఎంవోయూ చేశారు. జపాన్?లోని పలు ప్రాంతాలను సందర్శిస్తున్నారు. టోక్నోలో అభివృద్ధి చేసిన రివర్? ఫ్రంట్?ను సీఎం వీక్షించారు. ఇప్పుడు జపాన్?లోని తెలుగు సమాఖ్య నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈనెల 22 వరకు ముఖ్యమంత్రి జపాన్? పర్యటన సాగనుంది.

## గ్రామానికో రెవెన్యూ ఖాతా

- అన్ని భూముల వివరాలు ఒకేచోట
- నిబంధన తీసుకువచ్చిన ప్రభుత్వం

**టీ మీడియా,ఏప్రిల్ 19, హైదరాబాద్ బ్యూరో : :** ప్రతి రైతుకు ఒక భూమి ఖాతా ఉన్నట్లే, ప్రతి వ్యక్తికి ఒక ఆధార్? ఉన్నట్లే, ఇకపై ప్రతి గ్రామానికో రెవెన్యూ ఖాతా (విలేజ్ అకౌంట్) నిర్వహించేలా ప్రభుత్వం కొత్త చట్టం భూ భారతిలో నిబంధన తీసుకొచ్చింది. ధరణికి ముందు 32 కాలమ్‌లతో పహాణీ నిర్వహణ ఉండేది. ఆ తర్వాత ఆర్వోఆర్-2020తో అది కాస్త రద్దయ్యింది. రద్దు చేసిన తర్వాత ఒకే కాలమ్‌తో పహాణీ ఏర్పాటు చేశారు. చేతిరాతతో రాసే దస్త్రాలకు బదులు అన్నీ ఆన్‌లైన్ చేసేశారు. దీంతో ముద్రణ ప్రతులు అందుబాటులో లేవు. తాజాగా ప్రతి గ్రామానికి ఒక ఖాతా ఉండేలా ఆర్వోఆర్-2025 చట్టం వీలు కల్పిస్తోంది.ఈ చట్టం వల్ల గ్రామంలోని అన్ని రకాల భూముల వివరాలు ఒకేచోట పదిలం కానున్నాయి. గ్రామ ఖాతాను నిర్వహించేందుకు వచ్చే నెలలో గ్రామ పరిపాలన అధికారులను రాష్ట్ర ప్రభుత్వం నియమించనుంది. 2014కు పూర్వం గ్రామాల్లో రెవెన్యూ శాఖ ఏటా జమాబందీ నిర్వహించేది. రెవెన్యూ, నీటి పారుదల, వ్యవసాయ శాఖల సిబ్బంది ఏడాదికోమారు గ్రామంలోని వ్యవసాయ భూముల వివరాలను అందులో నమోదు చేస్తారు. అలాగే ఆ ఏడాది చోటు చేసుకున్న అన్ని రకాల మార్పులు, చేర్పులను కూడా ఇందులో నమోదు చేసేవారు. వీఆర్వో, వీఆర్ఏలు నమోదు చేసిన మార్పులను పహాణీల్లోని సమాచారంతో పోల్చి తహసీల్దార్ కార్యాలయానికి నివేదించేవారు. ఆ సమాచారాన్ని రెవెన్యూ మాతృ రికార్డు-1బిలో నమోదు చేసేవారు. కానీ 2014 తర్వాత జమాబందీ, పహాణీ నమోదు తదితర ప్రక్రియలు నిలిచిపోయాయి. రెండింట వివరాలు నమోదు : కొత్త చట్టంలోని సెక్షన్ 13(12) ద్వారా గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణకు వీలు కల్పించింది. దీని ప్రకారం గ్రామ పహాణీ, ప్రభుత్వ భూముల రిజిస్టర్, మార్పుల రిజిస్టర్, నీటి వనరుల రిజిస్టర్‌లను ప్రత్యేకంగా నిర్వహిస్తారు. అలాగే ఆర్వోఆర్‌లోని వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయనున్నారు. సాగు భూముల రిజిస్ట్రేషన్‌తో పాటు మ్యుటేషన్ జరిగిన ప్రతిసారి ఆన్‌లైన్ గ్రామ రికార్డుల్లోనూ మార్పులు జరుగుతాయి. ఈ వివరాలన్నింటినీ ఏటా డిసెంబరు 31న ముద్రిస్తారు. ఆన్‌లైన్‌లోనే కాకుండా ముద్రిత దస్త్రాలు కూడా అందుబాటులో ఉండనున్నాయి.చెరువులు మాయం కాకుండా ఉండేందుకు రిజిస్టర్ : రాష్ట్రంలో చెరువులు, కుంటలకు చెందిన భూములు ఎలాంటి కబ్జాకు గురికాకుండా ఉండేందుకు ఏటా ఒక రిజిస్టర్‌ను నిర్వహిస్తారు. అందులో విస్తీర్ణం, ఎఫ్టీఎల్, బఫర్‌జోన్ ప్రాంతాలు, ఆయకట్టు, సాగునీటి కాలువలు, చెరువులు లేదా కుంటలోకి నీటిని తెచ్చే పాటు కాలువల వివరాలనూ నమోదు చేస్తారు. ఆన్‌లైన్‌లోనూ ఈ వివరాలు అందుబాటులో ఉంటాయి. దీనివల్ల కబ్జా జరిగితే పాత రికార్డుల ఆధారంగా చర్యలు తీసుకోవచ్చని అధికారులు చెబుతున్నారు.

## మొబైల్ ఫుడ్ ల్యాబ్స్

### - గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సర్కార్

**టీ మీడియా,ఏప్రిల్ 19, హైదరాబాద్ బ్యూరో :** రెస్టారెంట్లలో ఆహార నాణ్యతపై అధికారుల నజర్ - క్వాలిటీ పెంచేందుకు ఆహార పరీక్ష కేంద్రాల : రెస్టారెంట్లు, హోటళ్లలో ఆహార నాణ్యతపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఫుడ్ క్వాలిటీ పరీక్షలను హైదరాబాద్ లాంటి సిటీలకే పరిమితం కాకుండా ప్రతి జిల్లాలో చేసే ఏర్పాట్లకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు ప్రమాణాల సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ), భారత ఆహార పరిరక్షణ, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటెవ్ మెడిసిన్ (ఐపీఎం)ల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మొబైల్ ఫుడ్ ల్యాబ్‌లను త్వరలో అందుబాటులోకి తీసుకురానున్నారు. ప్రస్తుతం జిల్లాల్లో తనిఖీలకు ఐదు మొబైల్ ల్యాబ్‌లు ఉన్నాయి. అవి హైదరాబాద్ నుంచే వెళ్తుంటాయి. వీటికి అదనంగా మరో 28 మొబైల్ ల్యాబ్‌లను తీసుకురానున్నారు. ఒక్కోదానికి రూ.50 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా.అలా చేస్తే నాణ్యత పెరుగుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం : రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ ట్రక్‌లు, తోపుడు బండ్లు, రెస్టారెంట్లు, రహదారి పక్కన హోటళ్ల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. జీహెచ్ఎంసీలోనే 70,000పైగా ఆహార విక్రయ కేంద్రాలు ఉంటాయని ఓ అంచనా. చిరుతిళ్ల తోపుడు బండ్లు, ఫుడ్‌ట్రక్‌లు మరో 20,000 వరకు నిర్వహిస్తున్నారు. చాలా వరకు లైసెన్సులు లేకుండానే నడిపిస్తున్నారు. ఆహార పరిరక్షణ విభాగం కింద జిల్లాల్లో తనిఖీల కోసం 32, గ్రేటర్‌లో 30 సర్కిళ్లు ఉన్నాయి. వీటి పరిధిలోని ఆహార కేంద్రాల తనిఖీకి తగినన్ని ల్యాబ్‌లు లేవు. సరిపడా తనిఖీ అధికారులు (ఎఫ్ఎస- వోలు) కూడా లేరు. గ్రేటర్‌లో 30 సర్కిళ్లకు 22 మంది ఎఫ్ఎస్‌వోలు మాత్రమే ఉన్నారు.తెలంగాణ రాష్ట్రానికి అంతటికి హైదరాబాద్‌లోని నాచారంలో మాత్రమే ప్రధాన ల్యాబ్ ఉంది. ఇక్కడికి నెలకు 1,400 వరకు శాంపిళ్లు వస్తున్నాయి. నిబంధనల ప్రకారం ఒక శాంపిల్ పరిశీలించి 14 రోజుల్లో నివేదిక ఇవ్వాలి. ప్రస్తుతం అంతకంటే ఎక్కువే టైం పడుతోంది. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ పరిధిలో మరో ఐదు ప్రధాన ల్యాబ్‌ను ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు మొబైల్ ల్యాబ్‌లు కూడా అందుబాటులోకి వస్తే హోటళ్ల నిర్వహణలో నాణ్యత పెరుగుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




## 3 నెలల్లో రైతు బజార్ నిర్మాణం పూర్తి

### -మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**టీ మీడియా ఏప్రిల్ 19, రఘునాథపాలెం:**

రఘునాథ పాలెం మండలంలో కూరగాయలు పండించుకునే రైతులకు లాభం చేకూర్చేలా మూడు నెలల్లో రైతు బజార్ నిర్మాణం పూర్తి చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.శనివారం రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సింజెంటా కంపెనీ కార్పోరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) క్రింద నిర్మిస్తున్న రైతు బజార్ పనులకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అదనపు సదుపాయాల కల్పన పనులకు శనివారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,లి రైతుల ప్రోత్సాహంతో సింజెంటా కంపెనీ అంతర్జాతీయ కంపెనీగా ఎదిగిందని, కార్పోరేట్ సామాజిక బాధ్యత క్రింద రైతులకు అవసరమైన పనులు చేసేందుకు ముందుకు వచ్చారని మంత్రి తెలిపారు.రఘునాథపాలెం మండలంలో పేద, గిరిజన రైతులు కూరగాయలు పండించుకుని అమ్ముకుంటున్నారని, వారికోసం చిన్న రైతు బజార్ ఏర్పాటు చేస్తే రైతులకు, వినియోగదారులకు లాభం జరుగుతుందని అన్నారు.

3 నెలల్లో రైతు బజార్ నిర్మాణ పనులు పూర్తి చేస్తారని వీటిని సక్రమంగా వినియోగించుకోవాలని మంత్రి తెలిపారు. మండలంలో వేరే ప్రాంతాలలో పండించే రైతులు కూడా అవసరమైతే కూరగాయలు చెడిపోకుండా, ఖమ్మంకు తరలించేలా అదనపు వసతులు కల్పిస్తామని అన్నారు. ఖమ్మం నుండి తాజా కూరగాయలు మంచుకొండ రైతుబజార్ కు వచ్చి కొనుక్కునేలా పేరు తెచ్చుకోవాలని తెలిపారు. మండలంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అంతకుముందు మంచుకొండ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవసరమైన అదనపు సదుపాయ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కూలిన నాలుగు అంతస్తుల భవనం

### 11 మంది మృతి



**టీ మీడియా,ఏప్రిల్ 19, ఢిల్లీ :** ముస్తాఫాబాద్ ప్రాంతంలో నాలుగు అంతస్తుల భవనం కూలిన ఘటనలో మృతుల సంఖ్య 11కు పెరిగింది. మరో 11మంది గాయపడినట్లు అధికారులు తెలిపారు. భవనం కూలుతున్న దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి. మరోవైపు ఈ ఘటనపై దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా విచారణకు ఆదేశించారు.పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, తహ్సీన్? అనే వ్యక్తికి చెందిన ఈ నాలుగు అంతస్తుల భవనం అకస్మాత్తుగా శనివారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో అకస్మాత్తుగా కూలిపోయింది. సమాచారం అందుకున్న ఎన్?డీఆర్?ఎఫ్?, దిల్లీ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అయితే ఈ ప్రమాదం జరిగినప్పుడు 22మంది శిథిలాల కింద చిక్కున్నట్లు అధికారులు తెలిపారు. దాదాపు 12 గంటలకు పైగా చేపట్టిన సహాయక చర్యలు చేపట్టగా, పలువురు రక్షించి, దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. ముందు చికిత్స పొందుతూ 4మంది మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారని చెప్పారు. ఆ తర్వాత ఏడుగురు మరణించినట్లు పోలీసులు తెలిపారు.గ్రౌండ్? ఫ్లోర్?లోని రెండు, మూడు దుకాణాల్లో జరుగుతున్న నిర్మాణ పనుల వల్ల ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు అంటున్నారు. అయితే ఈ నిర్మాణం దాదాపు 20 సంవత్సరాల నాటిదని, పూర్తిగా ఆక్రమించబడినదని దిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఒక ప్రకటనలో తెలిపింది. నాలుగు అతంస్తుల భవనం కూలిపోయినట్లు తెల్లవారుజామున 2:50 గంటలకు తమకు కాల్ వచ్చినట్లు డివిజనల్ అగ్నిమాపక అధికారి రాజేంద్ర అత్వాల్ అన్నారు. ‘ మేం ఘటనాస్థలికి వెళ్లే సరికి భవనం మొత్తం కూలిపోయింది. శిథిలాల కింద పలువురు చిక్కుకున్నారు. వారిని కాపాడేందుకు ఎన్?డీఆర్?ఎఫ్?, దిల్లీ అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు’ అని అత్వాల్ తెలిపారు.




## పోషణ పక్వాడ ప్రతిజ్ఞ

**టీ మీడియా ఏప్రిల్ 19: వేంసూరు:**

శనివారం ఖమ్మం జిల్లా వేంసూరు మండల పరిధిలోని అడసర్లపాడు గ్రామంలో ఐసీడీఎస్ బీరాపల్లి సెక్టార్ సూపర్వైజర్ భవాని ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. తక్కువ బరువు ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు.తక్కువ ఖర్చుతో పోషక విలువలు కలిగినటువంటి ఆహార పదార్థాలను ప్రదర్శన ద్వారా అంగన్వాడీ కేంద్ర లబ్ధిదారులకు చూయించారు. అనంతరం పోషణ పక్వాడ ప్రతిజ్ఞ,ప్రదర్శన చేశారు.ఈ కార్యక్రమంలో:-అంగన్వాడీ టీచర్స్ శాలిని,నిర్మల,విజయ కుమారి, వెంకటమ్మ లు పాల్గొన్నారు.



## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

**సిపిఎం డిమాండ్**

**టీ మీడియా ఏప్రిల్ 19, సత్తుపల్లి :**

సత్తుపల్లి రావి వీర వెంకయ్య భవన్లో సిపిఎం సత్తుపల్లి పట్టణ కమిటీ సమావేశం కొలికపోగు సర్వేశ్వరరావు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు యాడ్స్ ప్రారంభమై 20 రోజులు గడుస్తున్నా సరైన సమయంలో మిల్లులు అలాట్మెంట్ కాకపోవడం వల్ల అకాల వర్షాలు బారిన పడిని రైతు తీవ్రంగా నష్టపోతున్నారు, దీనివల్ల ఆరుకాలం పండించి పంటను ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేయకపోవడం వల్ల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటూ రైతులు నష్టపోతున్నారు అదేవిధంగా మావిడి మొక్కజొన్న మిరప రైతులను కూడా ప్రభుత్వమే బాధ్యత వహించి కొనుగోలు చేసి రైతుల్ని ఆదుకోవాలని అన్నారు కొనుగోలు చేయడంలో దొడ్డు రకం గింజలు మిల్లర్లు కోత విధించటం దారుణమని అన్నారు, యాడ్స్ లో నల్ల పట్టాలు అందుబాటులో ఉంచాలని తేమశాతం తో సంబంధం లేకుండా త్వరగా రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రావుల రాజబాబు, చావా రమేష్, ఓలేటి శ్రీహరి, ఎస్ కే వలీ, చప్పిడి భాస్కర్, పాకలపాటి ఝాన్సీ, వెంకట్రావు, మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ వేడుక

**టీ మీడియా ఏప్రిల్ 19, సత్తుపల్లి :**

శనివారం సత్తుపల్లి మండల పరిధిలోని రామానగరం గ్రామపంచాయతీ ఆఫీస్ నందు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు.సిడిపిఓ కనకదుర్గ అధ్యక్షత వహించారు.హ్యూమానైజేషన్,రక్తహీనత నివారణ గురించి మరియు బరువు తక్కువ ఉన్న పిల్లలు,సామ్ మం. డిస్టెన్స్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను,తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆహారపోషకాలు. పర్యావరణ పరిరక్షణ గురించి. బేటి బచావో. బేటి పడావో కార్యక్రమాలపై అవగాహన కల్పి%శీ%చారు..ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ మహాలక్ష్మి, మెడికల్ ఆఫీసర్. డా: అవినాష్. ఏఎన్ఎం. సునీత. అంగన్వాడీ టీచర్లు. భారతి. సర్వేశ్వరి. సౌభాగ్యం .సుజాత. ఆశ కార్యకర్త. జమలమ్మ. గ్రామ పెద్దలు చంద్రశేఖర్, కిషోర్,గ్రామపంచాయతీ సిబ్బంది,అంగన్వాడి,తల్లులు మరియు పిల్లలు పాల్గొన్నారు.



## అస్తవ్యస్తంగా వాహనాలు రాక పోకలు

**లలిత కుమారి రోడ్డు నుండి వెళ్లాలంటే భయం**

**టీ మీడియా ఏప్రిల్ 19, సత్తుపల్లి :**

ఖమ్మంజిల్లా సత్తుపల్లి పట్టణంలో సుభాష్ చంద్రబోస్ రింగ్ సెంటర్ నుండి కూరగాయలు,మాంస%శీ% దుకాణాల వద్దకు,ఆర్టీసీ బస్టాండ్ కు లలితకుమారి ఆసుపత్రి రోడ్డు నుండి ప్రజలు,వాహనదారులు,పాదచారులు పోవడానికి,యూ టర్న్ తీసుకొని వెళ్ళే వారికి వేదికగా వుంటుంది.రోజులో నిరంతరం రద్దీగా ఉంటుంది. అట్టి రింగ్ రోడ్డు వద్ద బైక్ లు మొదలు కొని, హెవీ వెహికల్స్, ఆర్టీసీ బస్సుతో సహా ట్రాఫిక్ నిబంధనలను పాటించకుండా అస్తవ్యస్థంగా ప్రయాణం చేయడాన్ని శనివారం నేటి ప్రజావాణి ప్రతినిధి నిఘా నేత్రం బంధించింది. రెడ్ సిగ్నల్ పడినప్పటికీ వాహనాలు ఆగకుండా వెళ్తుంటే లలిత కుమారి ఆసుపత్రి రోడ్డు నుండి వచ్చే వారికి,యూ టర్న్ తీసుకొని వచ్చే వారికి ప్రాణ సంకటంగా మారింది.నిబంధనలు పాటించకుండా వెళ్ళే వాహనాలపై పోలీసులు, అధికారులు చర్యలు తీసుకోకుంటే నిబంధనలు పాటించి వాహనాలను నడిపే వారికి,పాదచారులకు ట్రాపిక్ నిబంధనలపై విశ్వాసం కోల్పోయే ప్రమాదం ఉంది.ప్రాణాలు పోకముందే ట్రాపిక్ పోలీసు అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## స్కూల్లో కంప్యూటర్ సామాగ్రి ఎత్తుకెళ్లిన దుండగులు

**టీ మీడియా ,ఏప్రిల్ 19 ,కొణిజర్ల :**

మండల పరిధిలో నీ పల్లిపాడు జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఆఫీసు రూమ్ తాళం పగలగొట్టి రూమ్ లో గల కంప్యూటర్ కి సంబంధించిన యుపిఎస్, ఆరు బ్యాటరీలు, డెస్కాప్ కంప్యూటర్ ఒకటి, కెనాన్ ప్రింటర్, మైక్ సెట్ గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్టు గుర్తించిన హెడ్మాస్టర్ సుజాత శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సామాగ్రి సుమారు 1,83,000 రూపాయలు ఖరీదు ఉంటుందని తెలిపారు . ఫిర్యాదు సేకరించిన ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరం

## మానవత్వానికి ప్రతిరూపం

## నందిని భట్టి విక్రమార్క మల్లు

**టీ మీడియా ఏప్రిల్ 19, మధిర :**





ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సందర్భంగా మల్లు నందిని చేసిన ప్రసంగం ప్రజల హృదయాలను తాకింది.ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అనే ఆమె పిలుపు, ప్రస్తుత కాలంలో ఆరోగ్య సేవల ఖర్చులు భరించలేని సామాన్యుల మనస్తత్వాన్ని బాగా అర్థం చేసుకున్న వ్యక్తిగా ఆమెను నిలిపింది.అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గతంలో నిర్వహించిన వైద్య శిబిరాలు ఎంతగానో ప్రజలకు ఉపయోగపడ్డాయని ఆమె గుర్తు చేస్తూ, ఈసారి కూడా గ్రేస్ ఆసుపత్రి సహకారంతో జరుగుతున్న ఈ కార్యక్రమం మరింత విస్తృతంగా, సామాజిక బాధ్యతతో కూడినదిగా ఉందని అన్నారు.

**వైద్య సేవల ప్రాధాన్యం**

ప్రస్తుత రోజుల్లో ఆరోగ్య సేవలు సామాన్యులకు అందుబాటులో లేకపోవడం వల్ల చిన్నచిన్న వ్యాధులు పెద్ద రోగాలుగా మారుతున్న సందర్భాలు చూస్తున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో ఉచిత వైద్య శిబిరాలు అనేవి ఒక మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. ఇవి కేవలం వైద్యసేవలకే పరిమితముకాకుండా, ఆరోగ్యంపై అవగాహన కల్పించే వేదికలుగా కూడా పని చేస్తున్నాయి.

**నందిని భట్టి విక్రమార్క దృక్పథం**

ఆమె మాటల్లో మానవతా మాధుర్యం ప్రస్ఫుటమవుతుంది. రాజకీయ నాయకురాలిగా కాకుండా, ఒక సామాజిక కార్యకర్తగా ఆమె ఈ శిబిరాల్లో తీసుకుంటున్న పాత్ర ప్రజల ఆకర్షణకు గురవుతోంది. ప్రజల ఆరోగ్యంపై ఆమె చూపిస్తున్న శ్రద్ధ, పునరుద్ధరణకు దోహదపడే ప్రయత్నాలు ప్రశంసనీయమైనవి.ఈ ప్రసంగం ద్వారా మల్లు నందినీ ప్రజలకు ఒక స్పష్టమైన సందేశం ఇచ్చారు – ఆరోగ్యం అనేది విలాసం కాదు, మానవ హక్కు. ఈ హక్కు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం ఒక శ్రేష్ఠమైన ప్రయత్నంగా ఆమె విశ్వసిస్తున్నారు.

# దాహార్తిని తీర్చడమే సంక్షేమ బోర్డు లక్ష్యం

**చలివేంద్రాన్ని ప్రారంభించిన కార్మికాధికారి**

**టీ మీడియా ఏప్రిల్ 19, సత్తుపల్లి :**




భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలిలో కేవలం బోర్డు గుర్తించిన భవన మరియు ఇతర నిర్మాణ పనులు చేసే మేస్త్రీలు, కార్మికులు విధిగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఇతర పనులు చేసే కార్మికులు చేసుకోకూడదని అలా చేసుకుంటే చట్టరీత్యా నేరమని ఖమ్మం జిల్లా కార్మికాధికారి కె.విజయభాస్కర్ రెడ్డి తెలిపారు.శనివారం ఉదయం సత్తుపల్లి లోని రింగ్ సెంటర్ వద్ద గల భవన నిర్మాణ కార్మికుల అడ్డా వద్ద జరిగిన సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కొందరు వ్యక్తులు తమ జీవనాధారంగా లేబర్ ఇన్సూరెన్స్ పాలసీ పేరుతో ప్రజలలో తిరుగుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలిలో పథకాలను ఎరగా చూపి ప్రజలను మోసం చేస్తూ వారి నుండి డబ్బులు దండు కు%శీ%టున్నారని అలాంటి వారిని నిరోధించాల్సిన బాధ్యత కార్మికులపై కూడా ఉందని అప్పుడే భవన నిర్మాణ కార్మికుల నిధులు సక్రమంగా ఖర్చు అవుతాయని,నిజమైన భవన ఇతర నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు.భవన నిర్మాణ కార్మికుని కానీ వ్యక్తికి ఒక్క పైసా కూడా చేరకుండా ఉండేదానికి జిల్లా స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలనలు చేస్తున్నట్లు విజయభాస్కర్ రెడ్డి తెలిపారు.ముందుగా తెలంగాణ రాష్ట్ర భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి ఆదేశాల మేరకు సత్తుపల్లి సహాయ కార్మికాధికారి కార్యాలయం ఆధ్వర్యంలో పట్టణంలోని రింగ్ సెంటర్ లోని లలితకుమారి ఆసుపత్రి వీధి వద్ద ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ఆయన రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.కార్మికులకు స్వయంగా త్రాగు నీరు పోసి చూపరులను ఆకట్టుకున్నారు.పట్టణ ప్రాంతాలలో అడ్డాల వద్ద వేసవి కాలంలో వడదెబ్బకు భవన నిర్మాణ కార్మికులు గురి కాకూడదనే సదుద్దేశంతో, దాహార్తిని తీర్చాలనే లక్ష్యంతో తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి రాష్ట్ర వ్యాప్తంగా అడ్డాల వద్ద చలి వేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని భవన నిర్మాణ కార్మికులు అట్టి సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కార్మికాధికారి కోరారు. ఈ కార్యక్రమంలో:- ఇంచార్జీ సత్తుపల్లి సహాయ కార్మికాధికారి వెంగమ్మ,కార్యాలయ జూనియర్ సహాయకులు శ్రీనివాస్,సబార్డినేట్ లు సయ్యద్ మసూబ్,సంతోష్, సిఐటియు అనుబంధ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటి సభ్యులు మల్లూరు చంద్రశేఖర్, ఏ.ఐ.టి.యు.సి అనుబంధ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నేత నిమ్మటూరు రామకృష్ణ,శ్రీను,వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ నామ

**టీ మీడియా ఏప్రిల్ 19,హైదరాబాద్ :**



శంకరపల్లి వాస్తవ్యులు ఉడతనేని మధుసూదనరావు-జ్యోతిశ్రీల కుమారుడు వికాస్ చౌదరి వివాహం, ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణానికి చెందిన బొప్పన ఖాదర్ బాబు-ఉమాజ్యోతి ల కుమార్తె నాగప్రియతో శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరై, నూతన వధూవరులను నిండు నూరేళ్లు అన్యోన్యంగా కలిసి సంతోషంగా దాంపత్య జీవితం సాగించాలని, అష్టైశ్వర్యాలు సుఖ, సంతోషాలతో జీవించాలని ఆశీర్వదించారు. వధూవరులకు ఉజ్జ్వల భవిష్యత్తు కోరుతూ హృదయపూర్వక వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## జేఈఈ మెయిన్స్‌లో శాఖముడి హాసినిప్రతిభ

**టీ మీడియా ఏప్రిల్ 19, మధిర :**



జేఈఈ మెయిన్ సెషన్-2 ఫలితాలు ఎట్టకేలకు విడుదలయ్యాయి.ఈ మేరకు జాతీయ పరీక్షల మండలి (ఎన్ టి ఏ) ఫలితాలను విడుదల చేసింది.శుక్రవారం మధ్యాహ్నం ఫైనల్ కీ విడుదల చేసిన ఎన్‌టీఏ తాజాగా విద్యార్థులు సాధించిన పర్సంటైల్ స్కోరుతో ఫలితాలను విడుదల చేశారు.దేశ వ్యాప్తంగా ఉన్న ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో బీఈ/బీటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఏప్రిల్ 2, 3, 4, 7, 8 తేదీల్లో ఈ పరీక్షలను నిర్వహించారు.అయితే, తాజాగా విడుదలైన ఫలితాల్లో మధిర పట్టణానికి చెందిన శాఖమూడి రంగారావు కుమార్తె శాఖమూడి హాసిని ఆల్ ఇండియా ర్యాంక్ 13140 - 97.ఏబో పర్సంటైల్ స్కోర్ సాధించి ప్రతిభ కనబరిచింది.దీంతో స్నేహితులు బంధువులు హాసినికి కంగ్రాట్స్ చెప్పారు.

## కార్మిక శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**టీ మీడియా ఏప్రిల్ 19, మధిర:**




పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా కార్మిక శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కార్మిక శాఖ అధికారి కోర్ని చందర్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కనకపుడి అనిల్ కుమార్ తోపాటు పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్మిక శాఖ అధికారి చందర్ మాట్లాడుతూ, నిరుపేదలు అసంఘటితరంగానికి చెందిన కార్మికులు పట్టణానికి వివిధ పనులపై వచ్చి వెళ్లే ప్రజల సౌకర్యార్థం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

# మీరు నిరుద్యోగులా

## ఏఐ సాంకేతికతతో డీట్ యాప్?




### నేరుగా ఉపాధి అవకాశాలు

**టీ మీడియా,ఏప్రిల్ 19, హైదరాబాద్ బ్యూరో :** నిరుద్యోగ యువతీయువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం కొత్తగా డీఈఈటీ(డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్చేంజి ఆఫ్ తెలంగాణ) యాప్‌ను ఏఐ సాంకేతికతతో అందుబాటులోకి తీసుకొచ్చింది. నిరుద్యోగుల మొబైల్ ఫోన్?లకు ఆయా కంపెనీలు నేరుగా సమాచారం పంపించి ఇంటర్వ్యూలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నారు.

ఉద్యోగ అవకాశాల కోసం యువత కంపెనీలు, కంప్యూటర్ సెంటర్ల చుట్టూ తిరుగుతుంటారు. ఇదే అదునుగా భావించి కొన్ని బోగస్ కంపెనీలు యువతను నమ్మించి దారుణంగా మోసం చేసి నట్టేట ముంచిన సందర్భాలు ఉన్నాయి. వీటన్నింటి నేపథ్యంలో యువతకు భరోసా ఇవ్వడానికి సర్కార్ కొత్తగా డీఈఈటీ యాప్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చింది.ఎప్పటికప్పుడు కంపెనీల ఖాళీల సమాచారం : వివిధ పరిశ్రమల్లో ఖాళీలు ఏర్పడితే వారు ఈ యాప్ ద్వారా నేరుగా ఎవరైతే డీట్ యాప్?లో ఉద్యాగాల కోసం ఎదురుచూస్తుంటారో వారి ఫోన్‌కు సమాచారం అందిస్తారు. సదరు ఉద్యోగానికి అవసరమైన విద్యార్హత, ఖాళీల వివరాలు, వేతనం, ఇంటర్వ్యూ పరీక్షల వివరాలను పంపిస్తారు. ఫోన్ ద్వారా సమాచారం తెలుసుకునే నిరుద్యోగులు నేరుగా ఇంటర్వ్యూకు వెళ్లి ఎంపిక కావచ్చు. ఇందులో మధ్యవర్తుల ప్రమేయం అస్సలు ఉండదు.డీట్ యాప్?లో పరిశ్రమలు వాటి వివరాలను యాప్‌లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. దీని వల్ల ఖాళీల వివరాలు ఎక్కడెక్కడ ఉన్నాయనే విషయాన్ని యువత తెలుసుకునే అవకాశం ఉంది. వాస్తవానికి ఈ యాప్‌ను 2024 నవంబరులో ప్రారంభించారు. కానీ ఎక్కువ ప్రచారం లేకపోవడం వల్ల అనుకున్న స్థాయిలో ఎవరికీ తెలియలేదు. దీంతో డీట్ యాప్‌కు ఆర్టిపిషియల్ ఇంటెలిజెన్స్ జోడించి మళ్లీ ఇప్పుడు అందుబాటులోకి తీసుకొచ్చారు.

**ఇలా లాగిన్ కావాలి**

ఉద్యోగావకాశాల కోసం చూసే అభ్యర్థులు www.tsdeet.com వెబ్‌సైట్‌లో లాగిన్ కావాలి. పేరు, మొబైల్ నంబరు, మెయిల్, పుట్టిన తేదీ లాంటి వివరాలతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. విద్యార్హత, టెక్నికల్ కోర్సులు, వ్యక్తిగత వివరాలు, ఇంటి నంబర్?లను పొందుపరచాలి. మీరు ఆశించే ఉద్యోగం వివరాలను నమోదు చేసుకోవాలి. యాప్‌లోనూ అచ్చం ఇలాగే రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.

# డ్రైవింగ్ లైసెన్స్ గడువు ముగిసిందా ..?

### -ఫోన్‌లోనే రెన్యూవల్ చేసుకోండి




**టీ మీడియా,ఏప్రిల్ 19, హైదరాబాద్ బ్యూరో :** మీరు కారు, బైకు ఇలా ఏ వాహనం నడపాలన్నా ముఖ్యంగా ఉండాల్సినవి ఆ వాహన ఆర్‌సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్‌తో పాటు ప్రధానంగా డ్రైవింగ్ లైసెన్స్. కొత్తగా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్నప్పుడు వయసు ఆధారంగా కొన్నేళ్ల గడువుతో జారీ చేస్తారు. ఈ గడువు ముగిసేలోగా రెన్యూవల్ చేసుకోవాలి. గడువు ముగిసిన 30 రోజుల్లో రెన్యువల్ చేసుకోకుంటే ఫైన్ చెల్లించాల్సి ఉంటుంది. గడువు ముగిసి చాలా రోజులైతే జరిమానాతో పాటు మళ్లీ కొత్త డ్రైవింగ్ లైసెన్సు కోసం దరఖాస్తు చేసు కోవాల్సిందే. ఆర్టీఏ కార్యాలయానికి వెళ్లి కొత్త లైసెన్స్ మాదిరిగా పరీక్షలు ఎదుర్కో వాల్సిందే.అందుకే డ్రైవింగ్ లైసెన్సుపై గడువును చూసుకుని రెన్యూవల్ చేసుకోవడం మంచి పద్ధతి. డ్రైవింగ్ లైసెన్సు రెన్యూవల్? కోసం రవాణా శాఖ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఇంట్లోనే స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్, ల్యాప్‌టాప్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఆ ప్రాసెస్ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**ఈ విధంగా దరఖాస్తు చేసుకోండి :**

మొదట రవాణా శాఖ అధికారిక వెబ్‌సైట్లోకి వెళ్లి డ్రైవింగ్ లైసెన్సు సంబంధిత సేవల్లో డ్రైవింగ్ లైసెన్సు రెన్యూవల్‌పై క్లిక్ చేయాలి.పేజీ లోడ్ అయిన తర్వాత స్లాట్ బుకింగ్ కంటిన్యూపై క్లిక్ చేయాలి.ఇప్పుడు రెన్యువల్ ఆఫ్ లైసెన్సును ఎంచుకుని జి ఓ పై క్లిక్ చేయాలి.తర్వాత డ్రైవింగ్ లైసెన్సు నెంబరు, జారీ చేసిన ఆర్టీఏ కార్యాలయం, పుట్టిన తేదీ, సెల్‌ఫోన్ నంబరు, క్యాప్చా వంటి వివరాలను నమోదు చేయాలి.రిక్వెస్ట్ ఓటీపీపై నొక్కితే మీ సెల్‌ఫోన్‌కి ఓటీపీ వస్తుంది. దీనిని ఎంటర్ చేసిన తర్వాత గెట్ డీటెయిల్స్‌పై క్లిక్ చేస్తే మన వివరాలు కనిపిస్తాయి. వీటిని పరిశీలించాకా కన్‌ఫాంపై క్లిక్ చేసి, సేవ్‌ను నొక్కితే మన వివరాలు సేవ్ అవుతాయి.వచ్చిన విండోలో స్లాట్ కోసం మనకు నచ్చిన తేదీ, సమయాలను ఎంచుకుని నెక్స్?పై క్లిక్ చేయాలి.ఇప్పుడు మనం చెల్లించాల్సిన రుసుం మొత్తాన్ని పరిశీలించి పే నౌపై క్లిక్ చేస్తే వచ్చిన పేమెంట్ ఆప్షన్లలో మనకు అనువైన దానిని ఎంచుకుని పే చేస్తే స్లాట్ బుక్ అవుతుంది. మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్ వస్తుంది. వీటిని ప్రింట్ తీసుకోవాలి.మెడికల్ ఫిట్‌నెట్ సర్టిఫికెట్‌ను వైద్యాధికారితో సంతకం చేయించి, ఆధార్, ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్సును స్లాట్ బుక్ అయిన రోజున ఆర్టీఏ కార్యాలయంలో అందజేస్తే కొద్ది రోజుల్లోనే రెన్యూవల్ అయిన డ్రైవింగ్ లైసెన్సు వస్తుంది